For Scrolling/breaking

Date-11.09.2018

- జగిత్యాల, కొండగట్టు బస్సు ప్రమాదంపై
- ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి తీవ్ర దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ

హైదరాబాద్, సెప్టెంబర్ 11 : జగిత్యాల జిల్లా, కొండగట్టు రోడ్డు బస్సు ప్రమాదంలో అత్యధికంగా ప్రయాణికులు దుర్మరణం చెందడం పట్ల ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన అత్యంత విషాదకరమైందన్నారు. ఎక్కువమంది పేదవర్గాలకు చెందిన వారే మృత్యువాత పడ్డారని, ప్రభుత్వం అన్ని విధాల వారి కుటుంబాలను ఆదుకుంటుందన్నారు. మాటలకు అందని రీతిలో ఈ ప్రమాదం ఉందని, ఇంత మంది మరణం హృదయాన్ని కలచివేస్తోందన్నారు. మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. ప్రభుత్వం అన్ని విధాలుగా వీరికి అండ,దండగా ఉంటుందన్నారు.

PRO to Dy.Cm & Min.Edn
K.Adinarayana
9000114444